www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 12 మార్చి 2023

రేపు విద్యార్థుల సక్సెస్ మీట్

ప్రజాశక్తి-తిరుపతి సిటి: టిటిడి విద్యాసంస్థల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించి అచీఫర్ అవార్డులు అందించేందుకు ఈ నెల 13న స్టూడెంట్స్ సక్సెస్ మీట్ నిర్వహించన్నుట్లు టిటిడి పిఆర్‌వో డాక్టరు టి.రవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. టిటిడి విద్యాసంస్థల్లో అకడమిక్స్, ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్, కల్చరల్, కో కరికులర్, కాంపిటీటివ్ ఎగ్జామ్స్, ప్లేస్మెంట్స్ తదితర అంశాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 240 మంది విద్యార్థులకు మోడల్స్, ప్రశంస పత్రాలను అందజేస్తారని పేర్కొన్నారు. మహతి ఆడిటోరియంలో జరిగే ఈ కార్యక్రమాన్ని టిటిడి విద్యాశాఖాధికారి డాక్టరు ఎం.బాస్కర్‌రెడ్డి పర్యవేక్షిస్తారని వెల్లడించారు.

పోరాడితేనే హక్కులు

- ఉపాధ్యాయులను మభ్యపెట్టలేరు
- పిడిఎఫ్ టీచర్ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డి

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో

'మభ్యపెట్టేవారి మాటలు నమ్మితే హక్కులు రావు.. పోరాడితేనే సమస్యలు పరిష్కారమవుతాయి.. గత చరిత్ర ఇదే నిరూపితమయ్యింది.. ఉపాధ్యాయులకు సంబంధించిన అనేక డిమాండ్లు పరిష్కారమయ్యాయంటే అది పోరాటాల ద్వారానే.. ఒపిఎస్ కోసం యుటిఎఫ్ చేసే పోరాటం ఆగదు.. మండలిలోనూ, బయట కొనసాగుతూనే ఉంటుంది.. ఒపిఎస్ అమలయ్యే వరకూ ఉద్యమం కొనసాగుతుంది.. ఉపాధ్యాయుల బకాయిలను ప్రభుత్వం ఇచ్చేవరకూ ఆందోళన చేస్తూనే ఉంటాం.. ఉపాధ్యాయులను బోధనేతర, యాప్‌ల ఇబ్బందులు పట్టి పీడిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న సంస్కరణల వల్ల ప్రభుత్వ విద్యపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతోంది.. పోరాడాలి.. పోరాడితే పోయేదేమీ లేదు.. ప్రభుత్వ విద్యను కాపాడుకునేందుకు ఉపాధ్యాయ సంఘాలన్నీ ఏకమవ్వాలి.. అపుడే నాణ్యమైన విద్య అందరికీ అందుతుంది.' అని పీడిఎఫ్ ఉపాధ్యాయ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డి చెప్పారు. ఎంఎల్‌సి ఎన్నికలు ఈనెల 13న జరగనున్న నేపథ్యంలో 'ప్రజాశక్తి'కి ఆయన ఉద్యమ నేపథ్యాన్ని వివరించారు. ఆయన మాటల్లోనే..

ఒకటి కాదు.. రెండు కాదు.. నలభై ఏళ్ల ఉద్యమ చరిత్ర నాది.. 1986లో విద్యార్థి నాయకునిగా నా ప్రస్థానం ప్రారంభమయ్యింది. 36 ఏళ్లుగా ఉపాధ్యాయునిగా, ఉద్యమ నేతగా, యుటిఎఫ్‌లో రాష్ట్రస్థాయికి అంచెలంచెలుగా ఎదిగాను. ఉపాధ్యాయుల సమస్యలపై ఎన్నో ఉద్యమాలు చేసి సాధించిన అనుభవం ఉంది. ఇపుడు శాసనమండలిలోనూ ఉపాధ్యాయుల గళం పీడిఎఫ్ తరపున వినిపిస్తాను. తూర్పు రాయలసీమ పీడిఎఫ్ అభ్యర్థిగా బరిలో ఉన్నాను. చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల టీచర్లందరికీ తలలో నాలుకలా వారి సమస్యల గొంతుకనవుతా. పోరాటాల ద్వారానే హక్కులు దక్కించుకుంటామని నమ్మినవాడ్ని.

గత మూడుసార్లుగా ఇక్కడనుంచి అందరి సహకారంతో పిడిఎఫ్ అభ్యర్థులు గెలిచి శాసనమండలికి అడుగుపెట్టారు. ఈ సారి పట్టభద్రుల నుంచి మీగడ వెంకటేశ్వరరెడ్డి, టీచర్లకు నేను బరిలో ఉన్నాం. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధాన సంస్కరణల వల్ల ఆరు రకాల పాఠశాలలను తీసుకొచ్చింది. ఈ విధానం వల్ల పాఠశాలలు మూతబడుతున్నాయి. భవిష్యత్‌లో పేద పిల్లలకు విద్య దూరమవుతుంది. ఎవరితో చర్చించకుండా ఇంటర్మీడియట్ బోర్డును మూతవేయాలని ఏకపక్షంగా నిర్ణయం తీసుకోనున్నారు. ఇంటర్మీడియట్‌లో పనిచేసే లెక్చరర్స్, కాంట్రాక్టు లెక్చరర్లను ఏం చేస్తారోననే ఆందోళన అందరిలో ఉంది.

ఇప్పటికే విద్యారంగంలో ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్య తీవ్రంగా ఉంది. గత పిఆర్‌సిలో ఐఆర్ కంటే తక్కువ ఫిట్‌మెంట్ ఇవ్వడం వల్ల వేలాది రూపాయలను ప్రతి ఒక్కరూ నష్టపోయారు. ఇప్పటికీ అరియర్ రాలేదు. రిటైర్మెంట్ నాటికి ఇస్తామనడం విడ్డూరంగా ఉంది. డిఎ ఇవ్వకుండా ఇచ్చినట్లు చూపారు. తీవ్రంగా నష్టపోయాం. కొత్త డిఎలు పెండింగ్ ఉన్నాయి. 2023, జులై 1కి కొత్త 12వ పిఆర్‌సి వేయాల్సి ఉంది. ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలపై కమిటీల పేరుతో కాలయాపన చేస్తూనే ఉంది. పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలలో ఉపాధ్యాయులు, అధ్యాపక పోస్టులు 50వేలపైనే ఖాళీగా ఉన్నాయి. సిపిఎస్ రద్దు చేయాలని కోరితే జిపిఎస్ అనే మోసపూరితమైన విధానాన్ని ప్రభుత్వం తీసుకొచ్చింది. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ సాధించేవరకూ మా పోరాటం కొనసాగుతుంది.

మూడుసార్లు పట్టభద్రులు, టీచర్ల స్థానంలో గెలిచిన పిడిఎఫ్ అభ్యర్థులు ఎన్నో విజయాలను సాధించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగ సమస్యలపై శాసనమండలిలో గళమెత్తారు. పిఆర్‌సి, సిపిఎస్ రద్దు కోసం జరిగిన పోరాటంలో పీడిఎఫ్ ఎంఎల్‌సిలు ముందు పీఠిన నిలిచారు. కళాశాలల్లో రెగ్యులర్, కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారు. పాఠశాలల మూసివేతను అడ్డుకున్నారు. కెజిబివి, మోడల్ స్కూల్స్, మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలపై ఎంతో కృషి చేశారు.

ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు, ప్రైవేట్ ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించడం శుభపరిణామం. అధికార పార్టీ గెలుపే ధ్యేయంగా అక్రమాలకు తెరదీసింది. దొంగోట్లను చేర్పించిందని పత్రికల్లో పతాక శీర్షికన వార్తలు వస్తున్నాయి. బహుమతులు ఇచ్చి, విందులు ఏర్పాటు చేసి, డబ్బు పంపిణీ చేసేవారు గెలిచాక కనిపించరు. ప్రలోభాలకు లొంగితే భవిష్యత్ అంధకారమే. పీడిఎఫ్‌ను గెలిపిస్తే ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల భవిష్యత్ బాగుంటుంది. నమ్మండి.. నమ్మి పీడిఎఫ్‌ను గెలిపించండి.

రెండో ప్రాధాన్యత 'పీడీఎఫ్'కే : టిడిపి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: సోమవారం జరిగే ఎంఎల్‌సి ఎన్నికల్లో దొంగ ఓట్లు పడకుండా నివారించడమే గాకుండా, అధికార పార్టీ అక్రమాలకు చెక్‌పెడుతూ వైసిపి ఓటమే ధ్యేయంగా శ్రేణులు పనిచేయాలని మాజీ ఎంఎల్‌ఎ సుగుణమ్మ, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహయాదవ్ అన్నారు. విలేకరులతో వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం గెలుపు కోసం అడ్డదారులు తక్కుతుందన్నారు. రౌడీషీటర్లు, దొంగలు, ఆటోడ్రైవర్లు, చదువు రాని వారికి ఓటు హక్కు కల్పించారన్నారు. తిరుపతిలో ఏడువేల దొంగ ఓట్లు ఉన్నాయని టిడిపి, వామపక్షాల సర్వేలో తేలిందన్నారు. పట్టభద్రుల నియోజకవర్గంలో రెండో ప్రాధాన్యత ఓటు పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్‌రెడ్డికి వేయాలని శ్రేణులకు సూచించారు. నాయకులు సురేంద్రబాబు, సుధాకర్‌రెడ్డి, ఊక విజయకుమార్, శ్రీధర్‌వర్మ పుష్పవతి పాల్గొన్నారు.

13న పోలింగ్ కేంద్రాల పరిధిలో సెలవు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: ప్రకాశం - నెల్లూరు - చిత్తూరు పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గ ఎంఎల్‌సి ఎన్నికలను పురస్కరించుకుని తిరుపతి జిల్లాలో పోలింగ్ రోజు 13న సోమవారం పోలింగ్ జరగనున్న 138 పోలింగ్ స్టేషన్ల పరిధిలోని కార్యాలయాలు, విద్యా సంస్థలకు స్థానిక సెలవును కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె.వెంకటరమణారెడ్డి ప్రకటించారు. శనివారం సాయంత్రం నాలుగు గంటల నుంచి సోమవారం సాయంత్రం నాలుగు గంటల వరకూ మద్యం దుకాణాలు మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు.

ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికకు..

సర్వం సిద్ధం..!

- 13న ఉదయం 8 గంటలకు ప్రారంభం -16న కౌంటింగ్ ప్రక్రియ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఉమ్మడి ప్రకాశం - నెల్లూరు-చిత్తూరులలో

పట్టభద్రుల ఓటర్లు : 3,81,181 మంది. పురుషులు : 2,45,866 మంది, మహిళలు : 1,35,284 మంది, ఇతరులు:31, పోలింగ్ కేంద్రాలు : 453.

పోలింగ్ కేంద్రాలు : 453, **సమస్యాత్మకం** : 255

డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లు : 17

బ్యాలెట్ బాక్సులు : 2,596

పోలింగ్ సిబ్బంది : 2,180

కౌంటింగ్ కేంద్రం : ఆర్‌విఎస్ ఇంజినీరింగ్ కళాశాల (టేబుల్స్ 40)

ఉపాధ్యాయుల ఓటర్లు : 27,694 మంది. పురుషులు : 16,825మంది, మహిళలు : 10,868 మంది, ఇతరులు:0.

పోలింగ్ కేంద్రాలు : 176 **సమస్యాత్మకం** : 65

డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లు : 17

బ్యాలెట్ బాక్సులు : 195 **పోలింగ్ సిబ్బంది :** 423

ఓట్ల లెక్కింపు : ఆర్‌విఎస్ లా కళాశాల (టేబుల్స్ 14)

ప్రకాశం- నెల్లూరు- చిత్తూరు పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గ శాసన మండలి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశామని కలెక్టర్ ఎం.హరినారాయణన్ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈనెల 13న జరిగే ఎన్నికలకు సంబంధించి జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్, డిఆర్ఒ ఎస్.రాజశేఖర్‌తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.

రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలను మంచి ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసామన్నారు, ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఓటు హక్కు వినియోగించుకునేవారు తప్పనిసరిగా ఏదైన గుర్తింపు కార్డు తప్పని సరిగా తీసుకు రావాలని సూచించారు. 13న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, 16 న ఆర్ వి ఎస్ లా కాలేజి నందు ఉపాధ్యాయుల ఓట్ల లెక్కింపు, ఆర్ వి ఎస్ ఇంజనీరింగ్ కాలేజి నందు పట్టభద్రుల ఓట్ల లెక్కింపు పక్రియ జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రంలోనికి మీడియాకు అనుమతి లేదన్నారు. పోలింగ్ కేంద్రం బయట విజువల్స్ తీసుకోవాలని తెలిపారు.

పట్టభద్ర ఓటర్లూ...

ఏ పక్కనుంటారో ఆలోచించండి..!

పట్టభద్ర అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్‌రెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

'జాబ్‌చార్ట్ ప్రకటించకుండా నిరుద్యోగ సైన్యాన్ని పెంచి పోషిస్తున్నవారి వైపు ఉంటారో... ఉద్యమాలతో ప్రభుత్వ మెడలు వంచి పట్టభద్రుల పక్షాన నిలుస్తున్న పీడీఎఫ్ వైపు ఉంటారో..' ఒక్కసారి ఆలోచించండి.. మేధావులు వెళ్లే శాసనమండలిలోకి నేరగాళ్లను పంపించొద్దు.. ప్రలోభాలు పది రోజులే.. భవిష్యత్ బాగుండాలంటే కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను, కార్మికులను పర్మినెంట్ చేయాలి. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షల70వేల ఖాళీలను, 50వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి. ఇవన్నీ జరగాలంటే టీచర్ల తరపున పోటీ చేస్తున్న పొక్కిరెడ్డి బాబురెడ్డిని, పట్టభద్రుల నుంచి పోటీ చేస్తున్న నన్ను గెలిపించాలి' అని మీగడ వెంకటేశ్వర్‌రెడ్డి (పట్టభద్రుల అభ్యర్థి) అని కోరారు. ఆయన మాటల్లోనే..

పట్టభద్రుల స్థానానికి ఇతర పార్టీల నుంచి పోటీ చేస్తున్న పట్టభద్రులు, ఉద్యోగులు, కార్మికులు, పెన్షనర్లు, నిరుద్యోగుల పట్ల ఏమాత్రం అవగాహన లేనివారే. నేను ఓ టీచర్‌గా 1984లో ప్రవేశించాను. యుటిఎఫ్ తరపున ఉపాధ్యాయ ఉద్యమాలే కాకుండా, ఎల్‌ఐసి, బ్యాంకింగ్, రైతు, ప్రజాసంఘాల ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొనేవాడ్ని. ఒక సంఘానికి నాయకునిగా ఉన్నప్పటికీ, సంఘాలకు అతీతంగా ఉపాధ్యాయులు వచ్చినా వారికి అండగా నిలిచాను. యుటిఎఫ్ వ్యవస్థాపకులు దాచూరి రామిరెడ్డి అనుంగు శిష్యుడ్ని. ప్రభుత్వ జీవోలపై స్పష్టంగా అవగాహన ఉంది. ఏ జీవో ఏ కార్మికునికి, ఏ ఉద్యోగానికి నష్టం చేకూరుస్తుందో ప్రభుత్వ డొల్లతనాన్ని బయట పెట్టినవాన్ని.

ప్రజా ఉద్యమాలే ఊపిరిగా పనిచేశాను. ప్రకాశం జిల్లా కనిగిరి మండలం దిండుపాళ్యం స్వగ్రామం నాది. వ్యవసాయ కుటుంబం. మా నాన్న మీగడ నరసింహారెడ్డి, మా అమ్మ వెంకటమ్మ. నాన్నకు వ్యవసాయ పనుల్లో సహకరిస్తూ బిఎస్‌సి, బిఇడి చేశాను. నాకు ముగ్గురు పిల్లలు. ఇద్దరు అమ్మాయిలు. ఒక అబ్బాయి. ఉన్నత చదువులు చదువుకుని సెటిలయ్యారు. నా సతీమణి కెవి రత్నకుమారి స్కూల్ అసిస్టెంట్. ఉద్యమరీత్యా ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండాలని కనిగిరిలో స్థిరపడ్డాను. 2018లో రిటైర్ అయ్యాను. ఇప్పటికీ టీచర్స్ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తున్నా.

ప్రజా ఉద్యమాల్లో పాల్గొంటున్నాను. రైతు ఉద్యమం కావచ్చు. ఎల్‌ఐసి కావచ్చు. బ్యాంకు పరిరక్షణ కావచ్చు. నిరుద్యోగ సమస్య కావచ్చు. పోరాడుతూనే ఉన్నా. గత చంద్రబాబు ప్రభుత్వం గానీ, ఇప్పటి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం గానీ ప్రభుత్వ ఉద్యోగులకు గానీ, పెన్షనర్లకు గానీ, నిరుద్యోగులకు గానీ ఏమీ చేయలేదు. ప్రభుత్వ పోస్టులను భర్తీ చేయలేదు. రాష్ట్రంలో 50వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వివిధ ప్రభుత్వ శాఖల్లో 2 లక్షల 73వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. తాను అధికారంలోకి వస్తే కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్‌ను రెగ్యులర్‌చేయడమే గాకుండా, పై పోస్టులన్నీ భర్తీ చేస్తామని పాదయాత్రల్లో జగన్‌చెప్పారు. మాట తప్పారు. టీచర్లకు మూడు డిఎలు పెండింగ్ ఉంది. ఈ విషయాన్ని ఎన్నికల ప్రచారం సందర్భంగా ఈ డొల్లతనాన్ని ఓటర్లకు వివరించాను. ఔను నిజమేనన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళుతున్న సచివాలయ ఉద్యోగుల విషయంలో జగన్ చాలా మోసపూరితంగా వ్యవహరించారు. రెండు సంవత్సరాల సర్వీసు ఉంటే రెగ్యులర్ చేస్తామని చెప్పి, సగం మందినే రెగ్యులర్ చేశారు. మిగిలిన సగం మందిని మరోసారి పరీక్ష రాసి సెలక్ట్ చేస్తామని చెబుతున్నారు. వాస్తవానికి సచివాలయంలో తీసుకున్న సిబ్బంది అందరూ ఇంజినీర్లు, డబుల్ పీజీ చేసిన మేధావులు. మొదట్లో తీసుకునేటపుడే పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించి వచ్చారు. అత్యధిక విద్యావంతులు. వాళ్లు చేసే పనికి సోషల్ ఇంక్రిమెంట్ కూడా ఇవ్వాలి. 50వేల మందిని ఇప్పటికీ రెగ్యులర్ చేయలేదు. దీనిపైనా సచివాలయ ఉద్యోగులతో మాట్లాడాను. నిజమేనని చెప్పారు. కెజిబివి, ఇంటర్ కళాశాలల్లో పనిచేసేవారికి నెలకు 12వేల రూపాయల వేతనం ఇస్తున్నారు. అంటే రోజుకు 400 రూపాయలు దినసరి కూలీనా?. సిఆర్‌పిలు మండల స్థాయిలో 12-16 మంది పనిచేస్తున్నారు. డేటాఎంట్రీ, ఎంఐఎస్ కోఆర్డినేటర్ తదితర పనులు చేస్తున్నారు. వారికి పైసా జీతం పెంచలేదు. 15 ఏళ్లుగా పనిచేస్తున్నా పర్మినెంట్‌చేయలేదు. వారందరినీ పర్మినెంట్ చేస్తామన్నారు. అధికారంలోకి వచ్చి మూడేళ్లయినా ఏం చేశారు. ఆర్టీసీ ఉద్యోగుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ప్రభుత్వంలో విలీనం అయిన తరువాత వారికి ప్రత్యేకంగా ఒరిగిందేమీ లేదు. ఒంగోలు, తిరుపతి, నెల్లూరు జిల్లాల డిపోల్లో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన సందర్భంగా వారి గోడు వినిపించారు. 2017 నుంచి పిఆర్‌సి అందాల్సి ఉంది. ఆరేళ్లయినా అందలేదు. విద్యుత్ కార్మికులు 30వేల మంది కాంట్రాక్టు కార్మికులుగా, 60వేల మంది ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్నారు. ఒక్కరినీ పర్మినెంట్ చేయలేదు. నన్ను గెలిపిస్తే సచివాలయ, ఉపాధ్యాయ, అధ్యాపక, ఆర్టీసీ, విద్యుత్ కార్మికుల, నిరుద్యోగుల సమస్యలపై రాజీ లేకుండా శాసనమండలిలోనూ, బయట పోరాడతానని వివరించారు.

దొంగ ఓటర్ల పై కేసులు బనాయించాలి

తిరుపతి పురవీధుల్లో అఖిలపక్షం ర్యాలీ

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

మార్చి 13వ తేదీ జరగనున్న పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించాలని, దొంగ ఓటర్లపై కేసులు బనాయించాలని కోరుతూ శనివారం అంబేద్కర్ విగ్రహం నుండి గాంధీ విగ్రహం వరకు సిపిఎం, సిపిఐ, తెలుగుదేశం, కాంగ్రెసు, ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏ రాధాకష్ణ, టిడిపి తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు జి నరసింహ యాదవ్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు నగేష్ మాట్లాడుతూ తిరుపతిలో అర్హత లేని గ్రాడ్యుయేట్ ఓటర్లు ఏడువేల ఓట్లు ఉన్నాయని, వీటిని అరికట్టాలని అధికారుల దష్టికి తీసుకెళ్లినా ఎటువంటి చర్యలూ తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హత లేని వారికి ఓటు హక్కు కల్పించిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బోగస్ ఓట్లు సృష్టించిన వైసిపిని ఎంఎల్‌సి ఎన్నికల్లో చిత్తుగా ఓడించి, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. కనీసం ఐదో తరగతి చదవని వారిని డిగ్రీ ఉన్నట్లు సృష్టించి ఓటు హక్కు కల్పించారన్నారు. ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకుని వైసిపి అక్రమాలను నివారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడిఎఫ్ ఎంఎల్‌సి సాబ్జీ సిపిఎం నాయకులు కందారపు మురళి, టి సుబ్రమణ్యం, ఎస్ జయచంద్ర, పీ మాధవ్, పి సాయి లక్ష్మి, పి హేమలత, కే వేణు, ఆర్ లక్ష్మి, పి బుజ్జి, ఏం జయంతి, ఎం నరేంద్ర, టి రామకష్ణ, జి బాలాజీ, ఏ రాధాకష్ణ, ఎండి శ్రీను, ఆర్ మల్లికార్జున రావు, పి మునిరాజా, తంజావూరు మురళి, రవి, అక్బర్ సిపిఐ నాయకులు జై విశ్వనాథ్, ఎన్.డి రవి, రామకష్ణ, కే వై రాజా, శివ, రమేష్, మంజుల, రత్నమ్మ, కాంగ్రెస్ నాయకులు యార్లపల్లి గోపి పాల్గొన్నారు.

గాంధీ విగ్రహం ఎదుట ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ఆరోపణలున్న అధికారులపై వేటు : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

వెంకట రమణ

చంద్ర మౌళీశ్వర్ రెడ్డి

ఎట్టకేలకు అఖిలపక్షం పోరాటం ఫలించింది. అవకతవకలకు పాల్పడిన అధికారులపై కలెక్టర్ చర్యలకు ఉపక్రమించారు. తిరుపతి నియోజకవర్గ పరిధిలో పట్టభద్రుల ఓటర్ల నమోదు విషయంలో గత రెండు మూడు రోజులుగా ఒకే ఇంటి నెంబర్ తో ఎక్కువ ఓట్లు వున్నాయని, బోగస్ సర్టిఫికెట్లు పెట్టారని వివిధ రాజకీయ పార్టీల నుండి ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఎన్నికల విధుల్లో అలసత్వం వహించిన అధికారులపై క్రమ శిక్షణ చర్యలలో భాగంగా ఎన్నికల విధుల నుండి సంబంధిత ఉద్యోగులను తొలగించామని కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ ఎస్పీ పరమేశ్వర్ రెడ్డితో కలిసి డి ఆర్ ఓ, సహాయ రిటర్నింగ్ అధికారి శ్రీనివాస రావు, తిరుపతి రెవెన్యూ డివిజనల్ అధికారి, పోలీస్ అధికారులతో ఎన్నికల ఏర్పాట్ల పై స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పై తెలిపిన ఫిర్యాదులు కంప్యూటర్ ఎంట్రీ సమయంలో జరిగిన పొరపాట్లు కారణమని, దరఖాస్తులలో వున్న అడ్రస్ లను పరిశీలిస్తే ఆ ఓటర్లు వున్నారని తేలిందని, ఓటరు జాబితాలో డేటా ఎంట్రీలో తప్పులు రావడానికి కారణమైన, ఎన్నికల విధుల్లో ఆరోపణలున్న వారిపై చర్యలలో భాగంగా తిరుపతి అర్బన్ ఏ ఈ ఆర్ ఓ వెంకట రమణ, డిప్యూటీ కమిషనర్ చంద్ర మౌళీశ్వర్ రెడ్డి, ఆరుగురు బి ఎల్ ఓ లను ఎన్నికల విధులు నుండి తప్పించామని తెలిపారు. గెజిటెడ్ అధికారుల అటెస్టేషన్ సర్టిఫికెట్లు వున్న వాటిని ఓటర్ జాబితాలో ఉంచడం జరిగిందనీ, సదరు ఓటరు తప్ప వేరే వారు దొంగ ఓటు వేయడానికి వస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఫిర్యాదుల నేపథ్యంలో తిరుపతిలోని 14 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా పరిగణించామన్నారు. జిల్లాలోని నాలుగు డివిజన్ కేంద్రాలకు పోలింగ్ మెటీరియల్ అందుబాటులో ఉంచామని, 12వ తేదీన పి.ఓ., ఎ.పి.ఓ.లకు అందించనున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలింగ్ స్థానం వద్ద పోలీస్ సిబ్బంది, మహిళా పోలీస్ తనిఖీలు చేపట్టి ఓటర్ స్లిప్, గుర్తింపు నిర్ధారణ పత్రం మినహా సెల్ ఫోన్లు ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ సామాగ్రి పోలింగ్ కేంద్రంలోకి అనుమతించ కూడదని, తగినంత బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద సరిపడా బ్యారికేడింగ్ ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో తిరుపతి ఆర్డీఓ కనక నరస రెడ్డి, అదనపు ఎస్పీ వెంకట్రావు, కులశేఖర్, విమలకుమారి ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్

అధికారుల నిర్లక్ష్య వైఖరితో...

పారిశుధ్య కార్మికుడు ఆత్మహత్య

ప్రజాశక్తి - గూడూరు

మూడు నెలలుగా జీతాలివ్వకుండా, నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తున్న మున్సిపల్ కమిషనర్ తీరు భరించలేక, అప్పులతో కుటుంబాన్ని నెట్టుకురాలేక పారిశుధ్య కార్మికుడు దందోలు శ్రీనివాసులు (24) ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలిలా ఉన్నాయి. తిరుపతి జిల్లా గూడూరు మున్సిపల్ పరిధిలోని 29వ వార్డులో నివసిస్తున్న దందోలు శ్రీనివాసులు నాలుగేళ్లుగా గూడూరు మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికుడుగా పనిచేస్తున్నాడు. అయితే మూడు నెలలుగా జీతాలివ్వకుండా నిర్లక్ష్యవైఖరి ప్రదర్శించడంతో ఇటీవల సిఐటియు ఆధ్వర్యంలో దశలవారీ ఆందోళనలు సైతం చేశారు. ఎన్నిసార్లు కమిషనర్‌కు వినతిపత్రాలు ఇచ్చినా స్పందన లేకపోవడం వల్లనే దందోలు శ్రీనివాసులు ఆత్మహత్యకు కారణమయ్యిందని సహచర కార్మికులు వాపోయారు. అప్పులతో కుటుంబాన్ని నెట్టుకొస్తూ మానసిక ఒత్తిడి తట్టుకోలేక పురుగుల మందు తాగి ఐదు రోజులుగా ఆస్పత్రిలో కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతూ శనివారం మృతిచెందాడు. కార్మికుడు చనిపోయినా సంబంధిత అధికారులు గానీ, కమిషనర్ గానీ వాళ్ల కుటుంబాన్ని పరామర్శించకపోవడం బాధాకరమని కార్మికుని భార్య లియాకుమారి వాపోయింది. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి దందోలు శ్రీనివాసులు కుటుంబాన్ని పరామర్శించి, కనీసం చనిపోయిన తరువాత అయినా కార్మికులకు రావాల్సిన వాటిని వెంటనే ఇప్పించాలని, భార్యకు ఉద్యోగం ఇవ్వాలని, మృతునికి రావాల్సిన జీతభత్యాలు ఇప్పించాలని మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు జిబిఎస్ మణ్యం డిమాండ్ చేశారు.

మృతుడు శ్రీనివాసులు (ఫైల్‌ఫొటో)

'వనిత'కు వందనం..

ఆ ఒక్క రోజే ఆర్భాటం

ప్రజాశక్తి-తిరుపతి సిటి:

ప్రజాదృష్టి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం. ప్రపంచ వ్యాప్తంగా మార్చి 8న జరుపుకుంటారు. ఘనత వహించిన ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి, ప్రత్యేకించి రాష్ట్ర పాలకులకు ఆ రోజే మహిళా సాధికారిత గుర్తుస్తోంది. ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాల్లో, వాడ వాడల, గ్రామ గ్రామంలో మహిళ అభివృద్ధి చోధకులు, ఏ ప్రాంతమైన వృద్ధి చెందాలంటే వనితలే కీలకమనే ఉపన్యాసాలు దంచేస్తారు. 'వనిత నీకు వందనం' అంటూ సాష్టాంగ ప్రమాణం చేసినంత పని చేస్తారు. ఆ రోజు గడిచిన తరువాత షరామామూలే.. ఈసడింపులు, వేధింపులు, దాడులు. ధరణి అంత ధాతృత్వం గల మహిళకు తప్పని తిప్పలు.

నాలుగు రోజుల క్రితమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. ఎన్నికల హడావిడిలో ఉన్న బూర్జువా రాజకీయ పార్టీలు మహిళలను నెత్తికెత్తుకునేందుకు సిద్ధమయ్యాయి. కేవలం ఒక్క తిరుపతిలో వందల సంఖ్యలో మహిళలకు అబినందనలు తెలుపుతూ కార్యక్రమాలు నిర్వహించారు. ఇక తిరుపతి జిల్లా మొత్తం వేల సంఖ్యలో కార్యక్రమాలు చేపట్టారు. మహిళల అభివృద్ధి తమ హయాంలోనే జరిగిందంటూ ఒకరిపై ఒకరు ఉపన్యాసాలు గుప్పించారు. నిజమైన మహిళా సాధికారిత తమ వల్లే సాధ్యమంటూ జబ్బలు చరుచుకున్నారు. కానీ ఇదే పాలకులు మహిళలకు 50శాతం రిజర్వేషన్ బిల్లును దశాబ్ధాల తరబడి పార్లమెంట్‌లోనే పెండింగ్‌లో పెట్టిన విషయం మరిచిపోయారు. అధికారులు సైతం ఆరోజు అతివలను ఆకాశానికి ఎత్తేలా ప్రసంగాలు చేశారు. కానీ మహిళలకు ఉన్న అరకొర చట్టాలను సైతం వారికి అమలు చేయడం లేదని విషయాన్ని గుర్తెరగలేదు. పురుషహంకార సమాజంలో ప్రతి రోజూ మహిళలు, హత్యలు, అత్యాచారాలు తప్పడం లేదు, లైంగికవేధింపులు, అత్తింటి వేధింపులు, మానసిక, శారీరక ఇబ్బందులు ఆడవారు అనుభవిస్తునే ఉన్నారు. భార్య అంటే భరించాలి, ఆడపడుచు అంటే అణిగిమనిగి ఉండాలి. తల్లి అంటే పస్తులను అలవాటు చేసుకోవాలి. స్నేహితురాళ్లు ఆనందాన్ని పంచేందుకు ఉపయోగపడాలి అనేలా ఉన్న సమాజదోరణి ఉంది. ఓ వైద్య విద్యార్థి తమకు లొంగలేదని లైంగిక వేదింపులకు గురిచేసి, ఆఖరికి ఆమె ఆత్మహత్యకు కారుకులైన ప్రొఫెసర్ల భాగోతం అందరికి తెలిసిందే. తాత్కాలిక సస్పెన్షన్లు, తరువాత కొనసాగింపులూ మామూలే. కులదురంహకార హత్యలు పదమటి మండలాల్లో జరుగుతూనే ఉన్నాయి. కులం దాటి వెళ్లిందని కన్న కూతుర్నే కడతేర్చిన ఘటనలూ ఈ జిల్లాకు కొత్త కాదు. చిన్నా పెద్ద తేడా లేకుండా అత్యాచారాలు కలవరపెట్టే అంశాలు. అయితే ఇటువంటి హృదయవిదారక ఘటనలు జరిగినపుడు భరోసా ఇచ్చి అండగా నిలిచే ప్రజాప్రతినిధులే కరువయ్యారన్నది వాస్తవం. 'స్థానిక'ంగా మహిళలు 50శాతం రిజర్వేషన్‌తో గెలుపొందినా మెజార్టీ స్థానాల్లో పురుషులే రాజ్యమేలుతున్నారన్నది అక్షరసత్యం. ఏదిఏమైనా మద్యపాన్ని నిషేధించి, మహిళల పట్ల నేరాలను అదుపులోకి తెచ్చినపుడే మహిళా సాధికారిత దిశగా ముందడుగు.

పది ఫలితాలు కీలకం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: విద్యార్థులకు పదోతరగతి ఫలితాలు ఎంతో కీలకమైనవని జిల్లా సమగ్ర శిక్ష ఏఎంవో శివశంకరయ్య అన్నారు. పట్టణంలోని పానగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం పదోతరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఏఎంవో మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఏ ఇంటర్వ్యూలకు వెళ్లినా ప్రథమంగా పదోతరగతి మార్కులనే ప్రామాణికంగా తీసుకుంటారని తెలిపారు. అందుకే తల్లిదండ్రులు తమ పిల్లలు చక్కగా పరీక్షలు రాసేందుకు అవసరమైన వాతావరణాన్ని కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మన్న, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రామకృష్ణాపురంలో వైద్యసేవలు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: వేసవి కాలంలో తప్పనిసరిగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేయించాలని వీఎల్‌వో సరోజమ్మ సూచించారు. శనివారం మండలంలోని రామకష్ణాపురం గ్రామంలో సర్పంచ్ విరిత దేవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండాకాలంలో దూడలకు, ఆవులకు తీవ్రమైన జ్వరం, నీరసం, కొద్దిపాటి ఎండకు రొప్పడం, చూడి పశువులు ఈసుకుపోవడం, ఎద్దులలో పని సామర్థ్యం తగ్గడంతో నష్టాలు జరుగుతాయని తెలిపారు. పశువులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో ఏహెచ్‌ఏ శశికళ, సురేష్, దేవేంద్రరెడ్డి పాల్గొన్నారు.

మినీ గురుకులంలో పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-గూడూరు రూరల్: గూడూరు మానవత స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో శ్రీ కష్ణ సేవా సమితి అధ్యక్షుడు డాక్టర్ శ్యామసుందరరావు సహ కారంతో మినీ గురుకులంలో శనివారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు ఉంటే సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. పిల్లల పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో గూడూరు శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానం ఛైర్మన్ రామమోహన్ రావు, దశరథ రామిరెడ్డి, కలికి జనార్దన్‌రెడ్డి, మినీ గురుకులం హెడ్ మాస్టర్ మేరీ ప్రయాతి, మానవత సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్యాన్సర్ రోగికి సుధీర్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ప్రాణాంతక క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న రెహమాన్ అనే బాలుడికి ఆదివారం టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి రూ.30 వేలు ఆర్థిక సాయ అందించారు. పట్టణానికి చెందిన దిలీప్, పర్వీన్ ల కుమారుడు గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న సుధీర్ రెడ్డి వారిని ఇంటికి పిలిపించి పరామర్శించారు. అయితే ఖర్చులు గాను తనవంతుగా ఆర్థిక సాయం చేశారు.

'ఎమ్మెల్యేకు రుణపడి ఉంటా'

ప్రజాశక్తి -రేణిగుంట: రేణిగుంట పట్టణానికి చెందిన మొహమ్మద్ రసూల్ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆశీస్సులతో తిరుపతి జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులుగా నియమితులయ్యాడు. శనివారం మైనారిటీ సోదరులతో కలిసి బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఆయన కుమార్తె బియ్యపు పవిత్ర రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

2024లో జనసేన జెండాను ఎగరేస్తాం!

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): 2024 ఎన్నికల్లో జనసేన జెండాను ఎగురువేస్తామని జనసేన పార్టీ తిరుపతి పట్టణ అధ్యక్షులు రాజారెడ్డి స్పష్టం చేశారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి జనసైనికులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఆవిర్భావ దినోత్సవ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సుమన్‌బాబు, హేమకుమార్, మునస్వామి, మనోజ్, సుజిత్, కోమల్, ఆదికేశవులు, ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి-బాలాయపల్లి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని గూడూరు డీఎస్పీ సూర్యనారాయణ శనివారం తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. వెంకటగిరి సీఐ రామకష్ణ, తహసీల్దారు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వరదయ్యపాలెం: ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా సత్యవేడు, వరదయ్యపాలెం, నాగలాపురం మండలాల్లోని పోలింగ్ కేంద్రాలను శ్రీసిటీ డీఎస్పీ జగదీష్ నాయక్ పోలింగ్ బూత్‌లను శనివారం పరిశీలించారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE : SATHYAVEDU
EP.NO. 34 / 2020
OS NO. 147 / 2019

BETWEEN :-
Beemaneni Kesavulu ....Decree Holder
And :-
Allampati Ravi Reddy ..... Judgment Debtor

PUBLIC NOTICE

This is to inform that the sale of the schedule mentioned lands will be sold in public auction by the Hon'ble Court of the Junior Civil Judge's Court. Sathyavedu 10.30 A.M on 31.03.2023 in the Court premises.

Interested bidders may participate in the Court auction and bid in the auction sale on that day.

SCHEDULES

Tirupati District - Tirupati Sri Balaji Registration District - Sathyavedu Mandal- Sathyavedu Sub District-Cheneeri Village Accounts- as Mentioned bellow:

S.No.	Survey No	Extent	Classification
01	105-1A	0-42	Wet
02	105-2	0-15	Wet
03	109-3	0-06	Wet
04	110-3	0-18	Wet
05	110-4	0-19	Wet
06	112-4B	0-14 1/2	Wet
07	112-5	0-27	Wet
08	112-6	0-15	Wet
09	112-7	0-70	Wet
10	113-3B	0-30	Wet
11	113-4	0-18	Wet
Total		Ac 03-01 1/2 cents	

Decree Holder Value per acquire is Rs.8,00,000/-Total value of Rs24,00,000/-
Advocate for the D.Jr.
Signed/-
M. Krishna Rao, Advocate, Sathyavedu

పీడీఎఫ్ అభ్యర్థులను గెలిపిద్దాం..!

కోట: ఎన్నికల్లో పీడీఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మీగడ వెంకటేశ్వర రెడ్డి విజయం కోసం శనివారం సీఐటీయూ, సీపీఎం నాయకులు ముమ్మరంగా ప్రచారం చేపట్టారు. నాయకులు హరనాథ్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

సత్యవేడు: ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులు మీగడ వెంకటేశ్వరరెడ్డి, పొక్కిరెడ్డి బాబురెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి అరుణాచలం, సిఐటియు మండల కార్యదర్శి రమేష్ కోరారు. మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు.

పుత్తూరు టౌన్: ఎమ్మెల్సీ ఎన్నికలలో పరస్పరం సహకరించుకోవాలని టీడీపీ, పీడీఎఫ్ నేతలు శనివారం నిర్ణయించుకున్నారు. శనివారం ఇరుపక్షాల నేతలు సమావేశమయ్యారు. గ్రాడ్యుయేట్ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటును తమ అభ్యర్థులకు ఓటు వేసుకొని రెండో ప్రాధాన్యత ఓటును పరస్పరం వేసుకోవాలని అంగీకారం కుదుర్చుకున్నారు. సిపిఐ పుత్తూరు పట్టణ కార్యదర్శి డి మహేష్, సిపిఎం జిల్లా నాయకులు బాలసుబ్రమణ్యం, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకటేష్, టీడీపీ పుత్తూరు పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నంనాయుడు, ప్రధాన కార్యదర్శి ధనపాల్, రావిళ్ల మాధవ నాయుడు, ప్రసాద్‌నాయుడు, డిజి ధనపాల్, ఈశ్వర్ యాదవ్, కరుణ యాదవ్, అడుసుమిల్లి నవీన్, అశోక్, అన్బు తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్: పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలింపించాలని కోరుతూ వడమాలపేట మండలంలోని టీసీ అగ్రహారం, పాదిరేడు, రామసముద్రం గ్రామాల్లో సీఐటీయూ నాయకులు నందయ్య ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శ్రీనివాసులు, యువరాజు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

ప్రజాశక్తి -రేణిగుంట: సీపీఎస్‌ను రద్దు చేసి ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో శనివారం రేణిగుంట అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. సీపీఎం సీనియర్ నాయకులు వెంకటరమణ, తులసి రాజన్, కేవీపీఎస్ నాయకులు సెల్వరాజ్, సీఐటీయూ నాయకులు నర్సింహారెడ్డి, సీపీఐ నాయకులు మోహన్‌రెడ్డి, కార్తీక్, ఎంపీటీసీ రాజేశ్వరి, మాజీ వార్డు మెంబర్ దిలీప్‌బాషా తదితరులు పాల్గొన్నారు. అలాగే పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి బాబురెడ్డిలను గెలిపించాలని శనివారం ప్రచారం నిర్వహించారు.

కాలువ పోరంబోకులో ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పరిధిలోని చెన్నాయిగుంట గ్రామ లెక్కల సర్వేనెంబర్ 163లోని కాలువ పోరంబోకు స్థలంలో నిర్మించిన ఇళ్లను శనివారం తిరుపతి అర్బన్ తహశీల్దార్ వెంకటరమణ ఆదేశాల మేరకు వీఆర్వోలు భూపతి, సుమన్, శంకరయ్య తొలగించారు. అయితే దీనిపై హైకోర్టులో వాజ్యం నడుస్తోందని, సదరు భూమిలోకి ఎవరు ప్రవేశించరాదని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చినా నిర్మించుకున్న ఇళ్లను కూల్చేశారని పిటిషన్ దారులు వాపోయారు.

బీసీలను మోసం చేసే పార్టీలు పతనమే!

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): బీసీల జనగణన చేయాలని ఎంతో కాలంగా కేంద్ర ప్రభుత్వానికి విన్నవిస్తున్నా పరిగణలోకి తీసుకోలేదని, దేశ ప్రధానిగా ఓ బీసీ ఉన్నా బీసీలకు న్యాయం జరగలేదని ఆలిండియా బ్యాక్వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్ ఛైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య వ్యాఖ్యానించారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో బీసీ జన గణన జరిగి బీసీలకు తగిన పదవులను కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో ఆల్మెన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

15 నుంచి ఇంటర్ పరీక్షలు

కలెక్టర్, ఎస్‌పి లతో సమీక్ష

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణ నేపథ్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి అమరావతి నుంచి వర్చువల్ విధానంలో శుక్రవారం ఉదయం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్ష నిర్వహించారు. తిరుపతి జిల్లా నుంచి కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, ఎస్‌పి పరమేశ్వర్‌రెడ్డితో కలిసి కలెక్టరేట్ నుంచి హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 15 నుండి ఏప్రిల్ 4 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నాయని, అందులో జిల్లాలో 58750 విద్యార్థులు హాజరు కానున్నారని, ఏప్రిల్ 3నుండి ఏప్రిల్ 18 వరకు పదవ తరగతి పరీక్షలు జరగనున్నాయని అందులో 28412 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణ పగడ్బందీగా జరపాలని ప్రాంతీయ ఇంటర్మీడియేట్ అధికారి, జిల్లా విద్యా శాఖాధికారులను ఆదేశించారు. ఇంటర్ పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుంది. పదో తరగతి ఉదయం 9.30 నుంచి 12.45 వరకు నిర్వహించనున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద తగినంత పోలీసు బందోబస్తు ఏర్పాటు, బస్సు సౌకర్యం, విద్యుత్ అంతరాయం లేకుండా సంబంధిత శాఖలు చూడాలని కోరారు. ఎస్‌పి మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి పరిస్థితుల్లోనూ మొబైల్, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు, బ్లూటూత్ తదితర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతి లేదన్నారు. పోలీసు అధికారులు ముందుగా చెకింగ్‌చేయాలని సూచించారు.

స్విమ్స్‌లో ఉచిత వైద్యం అందించాలి

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: స్విమ్స్ ఆసుపత్రిలో రోగులకు ఉచితంగా వైద్యం అందించాలని మాజీ కేంద్ర మంత్రి డాక్టరు చింతామోహన్ డిమాండు చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిటిడి, కేంద్ర ప్రభుత్వం 100 శాతం నిధులు స్విమ్స్‌కు కేటాయించాలన్నారు. స్విమ్స్ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఉచిత వైద్యం అందడం లేదన్నారు. పేదలు అన్న కనికరం లేకుండా డబ్బులు గుంజుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నోమనీ, నో అడ్మిషన్, నో ట్రీట్‌మెంట్ సూత్రాన్ని స్విమ్స్ యాజమాన్యం పాటిస్తోందన్నారు. చావు బతుకుల్లో ఉన్న రోగుల నుంచి డబ్బులు వసుళ్లు చేయడం శోచనీయమన్నారు.

21, 22 తేదీల్లో బ్రేక్ దర్శనాలు రద్దు

తిరుమల : శ్రీవారి ఆలయంలో మార్చి 22వ తేదీన శ్రీ శోభకత్ నామ సంవత్సర ఉగాది ఆస్థానం శాస్త్రోక్తంగా జరగనుంది. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని 21, 22 తేదీల్లో శ్రీవారి ఆలయంలో నిర్వహించే ఆర్జితసేవలైన కళ్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవంను టిటిడి రద్దు చేసింది. విఐపి బ్రేక్ దర్శనాలకు ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించబోమని టిటిడి ఓ ప్రకటనలో పేర్కొంది.

ఆరోగ్యానికీ ప్రాధాన్యం ఇవ్వాలి

టిటిడి ఎస్‌డబ్ల్యుఎఫ్ కార్యదర్శి గోల్కొండ వెంకటేశం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: నిత్యం భక్తుల సేవలో తరించే టీటీడీ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది వారివారి ఆరోగ్యానికీ తొలి ప్రాధాన్యత ఇవ్వాలని టీటీడీ ఎస్.డబ్ల్యూ.ఎఫ్ కార్యదర్శి, టీటీడీ వినాయకనగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గోల్కొండ వెంకటేశం విజ్ఞప్తి చేశారు. టీటీడీ ఉద్యోగులు నివాసం ఉండే టీటీడీ క్వార్టర్స్ ఆవరణలో శనివారం ఫెడరేషన్ తరపున ఉచిత డెంటల్ క్యాంప్ నిర్వహించారు. నగరంలోని "మేఘనా డెంటల్ హాస్పిటల్" వారిచే ఉచిత దంత పరీక్షలు నిర్వహించి, మందులు ఉచితంగా పంపిణీ చేశారు. డాక్టర్ ఎం.హేమాద్రి పర్యవేక్షణలో ఉద్యోగులకు చెకప్ చేసి అవసరమైన సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రతిరోజూ పళ్లను రెండు సార్లు బ్రష్ చేసుకుని శుభ్రంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీటీడీ క్వార్టర్స్ నాయకులు మురళి మోహన్, మల్లారపు నాగార్జున, చొక్కలింగం, దయాకర్, శ్రీలక్ష్మి, సునీత, యూనియన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

నోటీసులు లేకుండా బంగారు వేలం

ప్రజాశక్తి-కోట: కోట క్రాస్ రోడ్డు సమీపంలోని ఓ ప్రైవేటు బ్యాంకులో తమ బంగారాన్ని ఎలాంటి నోటీసులు లేకుండా వేలం వేశారని మద్దాలి గ్రామానికి చెందిన హరిబాబు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. విచారించి న్యాయం చేయాలని పోలీసులను కోరాడు.

తెలుగుగంగ కాలువలో శవం

ప్రజాశక్తి-కేవీబీపురం: మండలంలోని అంజూరు గ్రామం వద్ద తెలుగు గంగ కాలువలో శనివారం ఓ శవం కొట్టుకొచ్చింది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఎస్‌ఐ సునీల్ ఆధ్వర్యంలో శవాన్ని బయటికి తీశారు. తొట్టంబేడు మండలం మంగళపురి గ్రామానికి చెందిన వెంకటయ్య కుమారుడు శ్రీనివాసులు(52)గా గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనంతకృష్ణశర్మ బహుముఖ ప్రజ్ఞాశాలి

ప్రజాశక్తి-క్యాంపస్ : సంగీత, సాహిత్య రంగాల్లో అపారమైన జ్ఞానం ఉన్న రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ బహుముఖ ప్రజ్ఞాశాలి అని ఆయన మనవరాలు, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఆంగ్ల శాఖ విభాగాధిపతి ఆచార్య రాళ్లపల్లి దీప్త కొనియాడారు. టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు, హిందూ ధార్మిక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో అన్నమాచార్య కళామందిరంలో శనివారం రాత్రి శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ 44వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. టీటీడీ ఆడిట్ ఆఫీసర్ శేష శైలేంద్ర, ఎస్వీయు విశ్రాంతాచార్యులు ఆచార్య సర్వోత్తమరావు, రాళ్లపల్లి శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032,
వెబ్‌సైట్: www.shriramfinance.in
బ్రాంచ్ కార్యాలయము: డి.నెం.8-8-80, చల్లాటమ్మ టవర్స్, ఎన్‌జిఓ కాలనీ ఎదురుగా, పుత్తూరు- 517583

డిమాండ్ నోటీసు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032 నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది. బ్రాంచ్ కార్యాలయము: డి.నెం.8-8-80, చల్లాటమ్మ టవర్స్, ఎన్‌జి.ఓ కాలనీ ఎదురుగా, పుత్తూరు- 517583.**

ఈక్రింద పేర్కొన్న రుణగ్రహీత /సహరుణగ్రహీతలు / గ్యారంటీదారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌ఎఫ్‌ఎల్) వారి వద్ద రుణ సౌకర్యము పొంది ఉన్నారు. రుణ సౌకర్యము పొందిన తర్వాత సదరు రుణగ్రహీతలు/ గ్యారంటీదారులు రుణము మరియు దానిపై వడ్డీని తిరిగి చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు.కావున సదరు అకౌంట్ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నియమ నిబంధనలు అనుసరించి నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినది. తదుపరి **శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌ఎఫ్‌ఎల్), పుత్తూరు యొక్క అధీకృత అధికారి** గారు సెక్యూరిటీ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా చట్టం, 2002 నిబంధన క్రింద సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (సదరు యాక్ట్) మరియు దాని ద్వారా ఆపాదించబడిన అధికారాలను బట్టి రూలు 3తో చదువబడిన సెక్షన్ 13(2) ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాల (పేర్కొన్న నియమాలు) ను అనుసరించి ఋణగ్రహీత / గ్యారంటీ దారులు /తనఖాదారులకు డిమాండ్ నోటీసును మరియు దానిపై అంగీకరింపబడిన వడ్డీ రేటుతో పాటు ఉత్పన్నమగు ఖర్చులు, ఇతర ఛార్జీలను నోటీసు అందుకున్న 60 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరి వున్నారు.

వారు చివరగా తెలిపిన అడ్రసుకు జారీ చేసిన సదరు నోటీసు వారికి చేరక రిటర్న్ అయినది. కావున ఇందుమూలముగా పబ్లిక్ నోటీసు ద్వారా వారికి సదరు విషయము తెలియజేయడమైనది. సదరు చట్టములో సెక్షన్ 13 యొక్క సబ్‌సెక్షన్(8) ద్వారా రుణగ్రహీతకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల అవకాశమును వారి దృష్టికి తీసుకురావడమైనది.

రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, గ్యారంటీదారుల పేర్లు మరియు చిరునామా

1) **శ్రీ క్రిష్ణమోహన్ ట్రేడర్స్,** ప్రొప్రయిటర్ మేరాల జగదీష్‌బాబు నివాసం: డి.నెం.33/3/1-2, నారాయణవనం రోడ్డు, పుత్తూరు, చిత్తూరుజిల్లా
2) **శ్రీ మేరాల జగదీష్‌బాబు** తండ్రి మేరాల జగన్నాథం నివాసం డి.నెం.8-47ఎ, కైలాసపురం, పరమేశ్వరమంగళం, చిత్తూరు జిల్లా,
3) **మేరాల నీలమ్మ అనే మేరాల నీల** భర్త మేరాల జగదీష్‌బాబు, నివాసం డి.నెం.8-47ఎ, కైలాసపురం, పరమేశ్వరమంగళం, చిత్తూరు జిల్లా,
4) **మేరాల సుశీల (చనిపోయినారు)** భర్త ఎం.జగన్నాథం నివాసం డి.నెం.8-47ఎ, కైలాసపురం, పరమేశ్వరమంగళం, చిత్తూరు జిల్లా,
5) **పి.కిరణ్‌కుమార్** తండ్రి మునిరత్నం నాయుడు నివాసం: డి.నెం.1-48/1, పరమేశ్వర మంగళం, చిత్తూరు జిల్లా
6) **మేరాల జగన్నాథం,** భార్య: మేరాల సుశీల నివాసం:డి.నెం.8-47ఎ, కైలాసపురం, పరమేశ్వర మంగళం, చిత్తూరు జిల్లా,
7) **మేరాల జయంతి తండ్రి మేరాల జగన్నాథం మరియు లేట్ సుశీల** నివాసం: డి.నెం.8-47ఎ, కైలాసపురం, పరమేశ్వరమంగళం, చిత్తూరు జిల్లా, (మరణించిన ఆర్4 ఎం.సుశీల యొక్క ఎల్ ఆర్)
8) **మేరాల జయసుధ తండ్రి మేరాల జగన్నాథం మరియు లేట్ సుశీల** నివాసం: డి.నెం.8-47ఎ, కైలాసపురం, పరమేశ్వరమంగళం, చిత్తూరు జిల్లా, (మరణించిన ఆర్4 ఎం.సుశీల యొక్క ఎల్ ఆర్)
9) **మేరాల జయప్రద తండ్రి మేరాల జగన్నాథం మరియు లేట్ సుశీల** నివాసం: డి.నెం.8-47ఎ, కైలాసపురం, పరమేశ్వరమంగళం, చిత్తూరు జిల్లా, (మరణించిన ఆర్4 ఎం.సుశీల యొక్క ఎల్ ఆర్)

ఎన్‌పిఏ తేది: 10.03.2019, డిమాండ్ నోటీసు తేది: 17.02.2023
ఋణ మొత్తం రూ.20,00,000 (రూపాయలు ఇరవై లక్షలు మాత్రమే)
డిమాండ్ నోటీసు అమౌంట్: రూ. 54,43,195/- (యాభై నాలుగు లక్షల నలభై మూడు వేల ఒక వంద తొంభైఐదు రూపాయలు మాత్రమే)
స్థిరాస్తి వివరములు:-
షెడ్యూలు-1:- చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజి రిజిస్ట్రేషన్ జిల్లా, నగరి సబ్ జిల్లా, పుత్తూరు మండలం, నెం.81, పరమేశ్వర మంగళం గ్రామ లెక్కదాఖలా మెట్ట సర్వేనెం.140/11ఎ లోని ఎ.5.00 సెంట్ల భూమిని ఇంటి ప్లాటుగా మార్పుచేసి వేసిన లేఔట్‌లోని ఎ.0.04 1/2 సెంట్లు లేదా 0.018 హెక్టార్ల ఖాళీ స్థలం మరియు ఇందున నిర్మించిన అసెస్‌మెంట్ 327 గల ఆర్.సి.సి. బిల్డింగ్ హద్దులు: తూర్పు: జి.శ్రీరాములు స్థలం, పడమర: ఎల్‌దొరస్వామినాయుడు మరియు ఎల్ చెంచునాయుడు భూమి, ఉత్తరం: ఎల్ దొరస్వామి నాయుడు మరియు ఎల్ చెంచునాయుడు భూమి దక్షిణం: రోడ్డు
ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర: 7 గ. లేదా 6.37మీ. ఉత్తరం నుండి దక్షిణం: 31 1/4 గ లేదా 28.89మీ. వెరశి మొత్తం స్థలం 222 1/4 చ.గ. లేదా 186.691 చ.మీ.మరియు ఇందున నిర్మించిన ఆర్‌సి.సి. బిల్డింగ్ అన్ని ఫిక్చర్లు మరియు అనుబంధ స్థలంతో సహా. ఆర్.సి.సి. గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్ విస్తీర్ణం 840 చ.అ.
షెడ్యూలు-2:- చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజి రిజిస్ట్రేషన్ జిల్లా, నగరి సబ్ జిల్లా, పుత్తూరు మండలం, నెం.81, పరమేశ్వర మంగళం గ్రామ లెక్కదాఖలా మెట్ట సర్వేనెం.140/11ఎ లోని ఎ.5.00 సెంట్ల భూమిని ఇంటి ప్లాటుగా మార్పుచేసి వేసిన లేఔట్‌లోని ఎ.0.04 1/2 సెంట్లు లేదా 0.018 హెక్టార్ల ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: జి.వెంకటయ్య స్థలం, పడమర: ఎం.సుశీలమ్మ ఇల్లు, ఉత్తరం: లెక్కల శ్రీనివాసులు నాయుడు భూమి, దక్షిణం: రోడ్డు.
ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర: 21అ. లేదా 6.40మీ. ఉత్తరం నుండి దక్షిణం: 95 1/4 గ లేదా 29.05మీ. వెరశి మొత్తం స్థలం 222 1/4 చ.గ. లేదా 186.69 చ.మీ.

ఈ పరిస్థితులలో రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు గ్యారంటీదారులకు తెలియజేయడమేనగా ఈ పత్రికా ప్రకటన వెలువడిన రోజు నుండి 60 రోజులలోపు పైన పేర్కొన్న ఋణ మొత్తము భవిష్యత్ వడ్డీతోపాటు మరియు ఇతర ఖర్చులను చెల్లించవలెను. 60 రోజుల వ్యవధి దాటిన తర్వాత సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(4)ను అనుసరించి రుణగ్రహీత, తనఖాదారుకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనపరచుకొనుటకు చర్యలు చేపట్టబడునని తెలియజేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్13(13) ను అనుసరించి రుణగ్రహీతకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులపై మా సంస్థ ముందస్తు అనుమతి లేకండా ఇతరులకు బదలాయించుట, అమ్మకము మరియు లీజుకు ఇవ్వడం ఇంకా ఏ ఇతర లావాదేవీలు చేయరాదని తెలియజేయడమైనది.

తేది: 10.03.2023 **సం/- అధీకృత అధికారి,**
ప్రదేశం : పుత్తూరు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032,
వెబ్‌సైట్: www.shriramfinance.in
బ్రాంచ్ కార్యాలయము: ప్లాటు నెం.27, డి.నెం.8-119, రాయలచెరువు రోడ్డు, తిరుపతి , చిత్తూరు జిల్లా- 1

డిమాండ్ నోటీసు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032 నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది. బ్రాంచ్ కార్యాలయము: ప్లాటు నెం.27, డి.నెం.8-119, 1వ అంతస్తు, రాయలచెరువు రోడ్డు, తిరుపతి- 517501**

ఈక్రింద పేర్కొన్న రుణగ్రహీత /సహరుణగ్రహీతలు / గ్యారంటీదారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌ఎఫ్‌ఎల్) వారి వద్ద రుణ సౌకర్యము పొంది ఉన్నారు. రుణ సౌకర్యము పొందిన తర్వాత సదరు రుణగ్రహీతలు/ గ్యారంటీదారులు రుణము మరియు దానిపై వడ్డీని తిరిగి చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు.కావున సదరు అకౌంట్ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నియమ నిబంధనలు అనుసరించి నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినది. తదుపరి **శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌ఎఫ్‌ఎల్), తిరుపతి-1 యొక్క అధీకృత అధికారి గారు** సెక్యూరిటీ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా చట్టం, 2002 నిబంధన క్రింద సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (సదరు యాక్ట్) మరియు దాని ద్వారా ఆపాదించబడిన అధికారాలను బట్టి రూలు 3తో చదువబడిన సెక్షన్ 13(2) ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాల (పేర్కొన్న నియమాలు) ను అనుసరించి ఋణగ్రహీత / గ్యారంటీదారులు /తనఖాదారులకు డిమాండ్ నోటీసును మరియు దానిపై అంగీకరింపబడిన వడ్డీ రేటుతో పాటు ఉత్పన్నమగు ఖర్చులు, ఇతర ఛార్జీలను నోటీసు అందుకున్న 60 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరి వున్నారు.

వారు చివరగా తెలిపిన అడ్రసుకు జారీ చేసిన సదరు నోటీసు వారికి చేరక రిటర్న్ అయినది. కావున ఇందుమూలముగా పబ్లిక్ నోటీసు ద్వారా వారికి సదరు విషయము తెలియజేయడమైనది. సదరు చట్టములో సెక్షన్ 13 యొక్క సబ్‌సెక్షన్(8) ద్వారా రుణగ్రహీతకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల అవకాశమును వారి దృష్టికి తీసుకురావడమైనది.

రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, గ్యారంటీదారుల పేర్లు మరియు చిరునామా

1) **కుప్పుస్వామి శివకుమార్** తండ్రి కె.కుప్పుస్వామి డి.నెం.31, మెయిన్‌రోడ్డు మాంబాక్కం (గ్రామం) ఊత్తుకోట్టై, తిరువళ్లూరు, తమిళనాడు - 602026
2) **కె.జనరత్నం,** తండ్రి కుప్పుస్వామి డి.నెం.53/79, వినాయక కోవిల్ వీధి, వెలగపురం, పాలవాకల్, తిరువళ్లూరు, తమిళనాడు - 602026
3) **టి.లోగాచనర్** తండ్రి ముద్దైర్, డి.నెం.1-279/బి, పెరుమాళ్ కోవిల్ వీధి, తిరువళ్లూరు, తమిళనాడు - 602026

ఎన్‌పిఏ తేది: 08.01.2020, డిమాండ్ నోటీసు తేది: 31.01.2023
ఋణ మొత్తం రూ.20,00,000 (రూపాయలు ఇరవై లక్షలు మాత్రమే)
డిమాండ్ నోటీసు అమౌంట్: రూ. 50,91,831/- (యాభై లక్షల తొంభై ఒక్క వేల ఎనిమిది వందల ముప్పై ఒక్క రూపాయలు మాత్రమే)
స్థిరాస్తి వివరములు:-చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజి రిజిస్ట్రేషన్ జిల్లా, తిరుపతి అర్బన్ మండలం, నెం.8 మంగళం గ్రూపు ఉప్పరపాళెం గ్రామలెక్కదాఖలా మంగళం గ్రామం సర్వేనెం.97/3 లోని ఖాళీ భూమి యొక్క విస్తీర్ణం ఎ0.94 సెంట్లలో ఎ.0.47 సెంట్లు. ఇందుకు హద్దులు: తూర్పు: సర్వేనెం.97/7 లోని తులసమ్మ స్థలం, పడమర: సర్వేనెం.97/2 లోని ఎస్‌సిఆర్ క్యాబిన్ రోడ్డు, ఉత్తరం: సర్వేనెం.97/3 లోని వి.ఎ.ప్రసాద్ రావు స్థలం, దక్షిణం: సర్వేనెం.97/3 లోని పి.శివకుమార్ స్థలం, ఈ హద్దుల మధ్య: తూర్పు నుండి పడమర: దక్షిణం వైపు: 93అ. లేదా 28.346 మీ. ఉత్తరం వైపు: 95అ. లేదా 28.956మీ. ఉత్తరం నుండి దక్షిణం: ఇరువైపులా: 38అ. లేదా 11.58 మీ. వెరశి మొత్తం విస్తీర్ణం 3572 చ.అ. లేదా 396.88 చ.ఈ.

ఈ పరిస్థితులలో రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు గ్యారంటీదారులకు తెలియజేయడమేనగా ఈ పత్రికా ప్రకటన వెలువడిన రోజు నుండి 60 రోజులలోపు పైన పేర్కొన్న ఋణ మొత్తము భవిష్యత్ వడ్డీతోపాటు మరియు ఇతర ఖర్చులను చెల్లించవలెను. 60 రోజుల వ్యవధి దాటిన తర్వాత సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(4)ను అనుసరించి రుణగ్రహీత, తనఖాదారుకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనపరచుకొనుటకు చర్యలు చేపట్టబడునని తెలియజేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్13(13) ను అనుసరించి రుణగ్రహీతకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులపై మా సంస్థ ముందస్తు అనుమతి లేకండా ఇతరులకు బదలాయించుట, అమ్మకము మరియు లీజుకు ఇవ్వడం ఇంకా ఏ ఇతర లావాదేవీలు చేయరాదని తెలియజేయడమైనది.

తేది: 10.03.2023 **సం/- అధీకృత అధికారి,**
ప్రదేశం: తిరుపతి-1 **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032,
వెబ్‌సైట్: www.shriramfinance.in
బ్రాంచ్ కార్యాలయము: డి.నెం.138/ఎ2, 1వ అంతస్తు, తీర్థకట్ట వీధి, తిరుపతి-2

డిమాండ్ నోటీసు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032 నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది. బ్రాంచ్ కార్యాలయము: డి.నెం.138/ఎ2, 1వ అంతస్తు, తీర్థకట్ట వీధి, తిరుపతి-2**

ఈక్రింద పేర్కొన్న రుణగ్రహీత /సహరుణగ్రహీతలు / గ్యారంటీదారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌ఎఫ్‌ఎల్) వారి వద్ద రుణ సౌకర్యము పొంది ఉన్నారు. రుణ సౌకర్యము పొందిన తర్వాత సదరు రుణగ్రహీతలు/ గ్యారంటీదారులు రుణము మరియు దానిపై వడ్డీని తిరిగి చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు.కావున సదరు అకౌంట్ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నియమ నిబంధనలు అనుసరించి నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినది. తదుపరి **శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌ఎఫ్‌ఎల్), తిరుపతి-2 యొక్క అధీకృత అధికారి గారు** సెక్యూరిటీ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా చట్టం, 2002 నిబంధన క్రింద సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (సదరు యాక్ట్) మరియు దాని ద్వారా ఆపాదించబడిన అధికారాలను బట్టి రూలు 3తో చదువబడిన సెక్షన్ 13(2) ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాల (పేర్కొన్న నియమాలు) ను అనుసరించి ఋణగ్రహీత / గ్యారంటీదారులు /తనఖాదారులకు డిమాండ్ నోటీసును మరియు దానిపై అంగీకరింపబడిన వడ్డీ రేటుతో పాటు ఉత్పన్నమగు ఖర్చులు, ఇతర ఛార్జీలను నోటీసు అందుకున్న 60 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరి వున్నారు.

వారు చివరగా తెలిపిన అడ్రసుకు జారీ చేసిన సదరు నోటీసు వారికి చేరక రిటర్న్ అయినది. కావున ఇందుమూలముగా పబ్లిక్ నోటీసు ద్వారా వారికి సదరు విషయము తెలియజేయడమైనది. సదరు చట్టములో సెక్షన్ 13 యొక్క సబ్‌సెక్షన్(8) ద్వారా రుణగ్రహీతకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల అవకాశమును వారి దృష్టికి తీసుకురావడమైనది.

రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, గ్యారంటీదారుల పేర్లు మరియు చిరునామా

1) **ఎ.గజేంద్ర కుమావత్** తండ్రి ఎ.అమరరామ్ అనే అమరం, డి.నెం.7-3-63/ఎ/ఇ, ఆర్.ఎస్. మాడ వీధి, తిరుపతి, చిత్తూరు జిల్లా - 517501
2) **జి.ఉగమాదేవి** భర్త గజేంద్ర కుమావత్, డి.నెం.7-3-63/ఎ/ఇ, ఆర్.ఎస్. మాడ వీధి, తిరుపతి, చిత్తూరు జిల్లా - 517501
3) ఎ.గణపత్ లాల్, తండ్రి అమరరామ్ అనే అమరం, ప్లాటు నెం.38, 39, కొత్త చెర్లోపల్లి, తిరుపతి, చిత్తూరు జిల్లా - 517501

ఎన్‌పిఏ తేది: 31.03.2021, డిమాండ్ నోటీసు తేది: 17.02.2023
ఋణ మొత్తం రూ.25,00,000 (రూపాయలు ఇరవై ఐదు లక్షలు మాత్రమే)
డిమాండ్ నోటీసు అమౌంట్: రూ. 49,95,162/- (నలభై తొమ్మిది లక్షల తొంభై ఐదు వేల ఒక వందల అరవై రెండు రూపాయలు మాత్రమే)
స్థిరాస్తి వివరములు:-చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజి రిజిస్ట్రేషన్ జిల్లా, రేణిగుంట సబ్ జిల్లా, తిరుపతి రూరల్ మండలం, తిరుచానూరు గ్రామ పంచాయతీ, వార్డు నెం.12, తారకరామ కాలనీ, అనే ఎం.కె.నాయుడు కాలనీ, (యోగిమల్లవరం) రెసిడెన్షియల్ ఏరియా, నెం.11, తిరుచానూరు గ్రూపు నెం.36, తిరుచానూరు గ్రామంలెక్కదాఖలా వల్లేరుగుంట, పటెట్ట, పైమాషి, నెం.464, సర్వేనెం.260 లోని 666.66 చ.గ.లలో 242.22 చ.గ. ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: ఎ.జి.మునెయ్య భూమి, పడమర: రోడ్డు, ఉత్తరం: విక్రయదారుడు ఎస్.ప్రసాద్ వద్దనున్న స్థలం, దక్షిణం: విక్రయదారుడు ఎస్.ప్రసాద్ వద్దనున్న స్థలం
ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర: 100అ. లేదా 30.500మీ. ఉత్తరం నుండి దక్షిణం: 21.8అ. లేదా 6.649మీ. వెరశి మొత్తం విస్తీర్ణం 2180చ.అ. లేదా 242.22 చ.గ ఖాళీ స్థలం

ఈ పరిస్థితులలో రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు గ్యారంటీదారులకు తెలియజేయడమేనగా ఈ పత్రికా ప్రకటన వెలువడిన రోజు నుండి 60 రోజులలోపు పైన పేర్కొన్న ఋణ మొత్తము భవిష్యత్ వడ్డీతోపాటు మరియు ఇతర ఖర్చులను చెల్లించవలెను. 60 రోజుల వ్యవధి దాటిన తర్వాత సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(4)ను అనుసరించి రుణగ్రహీత, తనఖాదారుకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనపరచుకొనుటకు చర్యలు చేపట్టబడునని తెలియజేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్13(13) ను అనుసరించి రుణగ్రహీతకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులపై మా సంస్థ ముందస్తు అనుమతి లేకండా ఇతరులకు బదలాయించుట, అమ్మకము మరియు లీజుకు ఇవ్వడం ఇంకా ఏ ఇతర లావాదేవీలు చేయరాదని తెలియజేయడమైనది.

తేది: 10.03.2023 **సం/- అధీకృత అధికారి,**
ప్రదేశం: తిరుపతి-2 **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**